క్లుప్తంగా

పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన



భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న అనంతం, శ్రీనివాసనాయుడు

చీపురుపల్లి: విశ్వనాథపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురావడంతో సమస్యను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు వివరించామని చెప్పారు. జెడ్పీ చైర్మన్ స్పందించి భవన నిర్మాణానికి రూ.10 లక్షల జిల్లా పరిషత్ నిధులను మంజూరు చేశారని తెలిపారు. నాయకులు రఘుమండ త్రినాథ రేవల్ల సత్తిబాబు, బెల్లాన త్రినాథరావు, ఎల్.ప్రభాత్, రవి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

వేపాడ: హౌసింగ్‌డేలో భాగంగా మండలంలోని నీలకంఠరాజపురంలో గృహలబ్ధిదారులతో మండల ప్రత్యేక అధికారి పి.ఎస్. వి.లక్ష్మీనారాయణ శనివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. గ్రామంలో 77 గృహాలు మంజూరు కాగా 58 నిర్మాణాలు పూర్తయ్యాయని, 19 వివిధ దశల్లో ఉన్నాయని హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు తెలిపారు. సర్పంచ్ గొటివాడ దేవి, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన



ఎస్.కోటలో పరీక్ష నిర్వహణను పర్యవేక్షిస్తున్న స్నేహ సంస్థ సభ్యురాలు డాక్టర్ వరలక్ష్మి

శృంగవరపుకోట: స్థానిక 'స్నేహ' స్వచ్ఛంద సంస్థ ప్రతీ సంవత్సరం మాదిరిగానే మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులకు శనివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌కు విశేషస్పందన లభించింది. ఎస్. కోట బాలికోన్నత పాఠశాల, దర్మవరం,కొట్టాం, వెంకటరమణపేట,తిమిడి,బొద్దాం,సోంపురం ఉన్నత పాఠశాలల్లో 470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.ఈ పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు స్నేహ సంస్థ వారికోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేస్తామని ఆసంస్థ అధ్యక్షుడు ఏ.ఎస్.వెంకటరావు తెలిపారు. ఆ సంస్థ కార్యదర్శి మంథా సుబ్బారావు, సభ్యులు డాక్టర్ పి. వరలక్ష్మి,రామనారాయణ, శ్రీరాములు, శ్రీనివాసరావు,జగన్నాథం,ప్రసాద్,సీతారాం తదితరులు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

తహసీల్దార్ రమణయ్యకు సంతాపం

కొత్తవలస/బొండపల్లి: బొండపల్లి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సనపల రమణయ్య విశాఖపట్నం జిల్లా కొమ్మాది ప్రాంతంలోని తన నివాసంలో శుక్రవారం అర్ధరాత్రి హత్యకు గురయ్యారు. ఆయన మృతికి కొత్తవలస, బొండపల్లి తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో రెవెన్యూ ఉద్యోగులు శనివారం సంతాపం తెలిపారు. కొత్తవలసలో తహసీల్దార్ సీహెచ్.చంద్రశేఖర్, డీటీ రమేష్, బొండపల్లిలో డీటీ ఆర్.శంకరరావు ఉద్యోగులు రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. హంతకులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

నిరసన

దత్తిరాజేరు: బొండపల్లి తహసీల్దార్ రమణయ్య హత్యను నిరసిస్తూ స్థానిక తహసీల్దార్ సుదర్శనరావు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం విధులకు హాజరయ్యారు. హంతకులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

వేపాడ: పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని,చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని డిప్యూటీ డీఈఓ కంది వాసుదేవరావు సూచించారు.వేపాడ, నీలకంఠరాజపురం ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు, పదోతరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు.పరీక్షలకు సమయం దగ్గరపడుతోందని, కాలయాపన చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఏసబ్జెక్టులోనైనా సందేహాలు ఉంటే సంబంధిత టీచర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని చెప్పారు.ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు.విధిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని హెచ్‌ఎంలకు సూచించారు. అనంతరం దబ్బిరాజుపేట, చామలాపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు.పాఠశాలల్లో సదుపాయాలు,రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ బాలభాస్కరరావు,హెచ్‌ఎంలు ఉన్నారు.

ప్రజాసంక్షేమమే పరమావధి

- ఎన్నికల హామీలన్నీ సీఎం జగన్ అమలు చేశారు
- మేలు చేశామనిపిస్తేనే ఆదరించండి
- చంద్రబాబునాయుడిలా దగా,మోసం చేయలేదు
- గరివిడి ఆసరా సంబరాల్లో మంత్రి బొత్స సత్యనారాయణ



డ్వాక్రా సంఘాల సభ్యులకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రజాసంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారా యణ అన్నారు. గరివిడి మండల కేంద్రంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన మండలస్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలకు ఆయన అతిథిగా హాజ రయ్యారు.ఈసందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యులకు 2019 ఏప్రిల్ నాటికి బ్యాంకుల్లో ఉన్న అప్పును నాలుగు విడత ల్లో చెల్లిస్తామని 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, మాట ప్రకారం ఇప్పటికే మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో డబ్బులు జమచేశామని, ప్రస్తుతం నాలుగో విడత జమచేశార ని చెప్పారు. గరివిడి మండలంలో 1,159 సంఘాల్లోని 13,086 మంది మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడు విడతల్లో సుమారు రూ.23 కోట్లు జమచేశామని, నాలుగో విడతగా రూ.8 కోట్లు జమచేస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాలకు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రూపాయి కూడా మాఫీ చేయకుండా మహిళలను మోసం చేశారని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాల రుణాలను నాలుగు విడతల్లో చెల్లిస్తా మని 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకున్నారని, ఆయనకు చంద్రబాబులా మోసం చేయ డం తెలియదన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని సీఎం జగన్ అమలు చేశారని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేశామని వివరించారు. ఇది వరకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకునేందుకు వ్యయ పరిమితి రూ.5 లక్షల వరకు ఉండేదని, దాన్ని రూ.25 లక్షలకు వైఎస్సార్ సీపీ ప్రభు త్వం పెంచిందని చెప్పారు. పేదలకు ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా భయం లేకుండా కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవచ్చని అన్నారు.

టీడీపీ, ఎల్లోమీడియా దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

ఎన్నికల సమయం దగ్గరపడడంతో పగటి వేషగాళ్ల మాదిరిగా టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వస్తారని, కళ్లబొల్లి మాటలు చెబుతారని, వారి మాయలో పడవద్దని హితవు పలికారు. ఎల్లోమీడియా తమ టీవీ చానెళ్ల ద్వారా రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు, రాత్రి నిద్రపోయే వరకు సీఎం జగన్, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను ఒక్కటి కూడా వారు చూపించరు, పత్రికల్లో రాయరని, వారి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. చంద్రబాబు నాయుడు, టీడీపీ నాయకుల్లా మేము ప్రజలను మాయ, మోసం, దగా చేయలేదని అన్నారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు, గత టీడీపీ పాలనకు మధ్య తేడాను మీరే గుర్తించాలని సూచించారు. ఈ ప్రభుత్వం మీకు మంచి చేసింది అనుకుంటే, మీ పిల్లలను మంచి గా చదివించేలా ఏర్పాట్లు చేసిందని అనుకుంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించి, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్‌బాబు, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరా వు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీలు జి.రామకృష్ణరాజు, జి.శ్రీరాములనాయు డు, మండల జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, పీఏసీఎస్‌ల అధ్యక్షులు లెంక శ్రీరాములు, ఎలకల అప్పలనాయుడు, ఎడ్ల అప్పారావు, పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



సంబరాలకు హాజరైన మహిళలు

దళారుల ప్రమేయం లేదు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అరకొరగా అమలు చేసిన పథకాలు, పింఛన్ మంజూరు చేసేందుకు జన్మభూమి కమిటీల సభ్యులు, టీడీపీ నాయకులు లంచాలు వసూలు చేసేవారని గుర్తు చేశారు. సీఎం జగన్ నెలకొల్పిన గ్రామసచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందుతున్నాయన్నారు. ఎక్కడా దళారుల ప్రమేయం లేదని, లంచాలకు తావులేదన్నారు. పథకాల డబ్బులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమచేస్తున్నామని చెప్పారు. చంద్రబాబునాయుడుకి మోసం చేయడం తప్ప ప్రజలకు మంచి చేయడం తెలియదని, మాయమాటలు చెప్పేవారిని నమ్మవద్దని హితవు పలికారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ అనేక పథకాలను అమలు చేశారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల సమయంలో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామనడంతో పాటు మరో 600 వరకు హామీలను మేనిఫెస్టోలో పెట్టారని, అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేశారని, డ్వాక్రా సంఘాలకు నాలుగు విడతల్లో రుణమాఫీ డబ్బులు జమచేశారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో, ఇప్పుడు బడ్జెట్ ఇంచుమించు సమానంగా ఉందని, మరి ఇప్పుడు అమలు చేసినన్ని సంక్షేమ పథకాలు, చేసినన్ని అభివృద్ధి పనులను ఆరోజు చంద్రబాబు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం దళారుల ప్రమేయం లేకుండా నేరుగా వారి ఖాతాల్లో రూ.2.50 లక్షల కోట్లకు పైగానే జమచేసిన ఘన త సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ ప్రాంతంలో తాగు, సాగునీటిని అందించడంలో, రోడ్ల నిర్మాణాలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుతో పాటుగా గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనలో మంత్రి బొత్స సత్యనారాయణ కృషి ఉందన్నారు.

ప్రభుత్వం అండగా నిలిచింది



వివిధ పథకాలు అందించి మా కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలిచింది. ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో రూ.36 వేల లబ్ధి చేకూరింది. ప్రతీ ఏడాది రైతుభరోసా పథకం డబ్బులు అందుతున్నాయి. వైఎస్సార్ చేయూత, ఇతర పథకాలు అందుతున్నాయి. పేదల సంక్షేమ కోసం సీఎం జగన్ పాడుపడుతున్నారు.

– గేదెల సత్యవతి, కోదూరు, గరివిడి మండలం

పదోతరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన



గజపతినగరం: బాలికోన్నత పాఠశాలలో తరగతి గదులను పరిశీలిస్తున్న ఎంఈఓ సాయిచక్రధర్

వేపాడ: మండల కేంద్రంలో పదోతరగతి పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన ఉన్నత పాఠశాల, విక్టరీ హైస్కూల్ సెంటర్లను ఎంఈఓ బాల భాస్కరరావు, హెచ్‌ఎంలు వల్లి, బి.పి.ఏ.రాజు శనివారం పరిశీలించారు. తరగతిగదులు, తాగునీరు, ప్రహరీ, విద్యుత్, ఫర్నిచర్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. చిన్నచిన్న సమస్యలను గుర్తించి, వాటిని పరీక్షల సమయానికి పరిష్కరించాలని హెచ్‌ఎంలకు సూచించారు.

గజపతినగరంలో..

గజపతినగరం: స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఎంఈఓ-2 సాయిచక్రధర్ శనివారం పరిశీలించారు. హెచ్‌ఎంలకు పలు సూచనలు చేశారు. హెచ్‌ఎంలు వెంకటేశ్వరరావు, చిప్పాడ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో సేవలు చేరువ

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు



లక్కిడాంలో సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

గంట్యాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్ప లనరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణరాజు(సురేష్ బాబు)అన్నారు. మండలంలోని లక్కిడాం, బోనంగి గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల(ఆర్‌బీకే) భవనాలను శనివారం వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ సేవల కోసం మండల, జిల్లా కేంద్రా లకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం గ్రామాల్లోనే అన్నిసేవలు అందుతున్నాయని, ప్రజలకు వ్యయ, ప్రయాసలు తగ్గాయని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే వలంటీర్లు తలుపుతట్టి అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్ అందిస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో పథకాలకు అర్హతే ప్రా మాణికమని, వారు ఏ పార్టీకి చెందిన వారు అనేది అనవసరమన్నారు. రైతులు గతంలో విత్తనాలు, ఎరువుల కోసం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లి అవస్థలు పడేవారని, ఇప్పుడు ఆర్బీకేల ద్వారా రైతు ముంగిటకే వాటిని అందిస్తున్నామన్నారురు ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస్ ఎంపీపీ కిలపర్తి వెంకటలక్ష్మి, బోనంగి ఎంపీటీసీ పట్నాన శివ భారతి, లక్కిడాం సర్పంచ్ వాసిరెడ్డి సూరీడమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి కృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రంధిరామునాయుడు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, నాయకులు నారాయణమూర్తిరాజు, పి.నారాయణమూర్తి, జాగరపు సత్యారావు, కిలపర్తి అప్పలనాయుడు, తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్వరాజ్యం సాకారం

- మంత్రి బొత్స సత్యనారాయణ



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమైందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గరివిడి మండలంలోని కొండదాడి పంచాయతీలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన సచివాల య రైతుభరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సచి వాలయాల ద్వారా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందుతున్నాయని అన్నారు. ఒకప్పుడు తాము గ్రామాల్లోకి వ చ్చేటప్పుడు సమస్యలపై, వివిధ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని పదుల సంఖ్యలో దరఖాస్తులు వచ్చేవని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. సమస్యలన్నీ గ్రామాల్లోని సచివాలయాల్లో పరిష్కారమవుతున్నాయని అన్నారు. అవినీతి, లంచాలకు తావులేని పాలన అందించామని, సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపించామనే ధైర్యంతో మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నామన్నారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు,ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్‌బాబు, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, స్థానిక సర్పం చ్ మంత్రి గౌరమ్మ, నాయకుడు మంత్రి నారాయణరావు, పీఏసీఎస్‌ల అధ్య క్షులు లెంక శ్రీరాములు, ఎడ్ల అప్పారావు,ఎలకల అప్పలనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ

వేపాడ: ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించనున్న డీఆర్పీలు, వీఎస్‌లు, క్షేత్ర సహాయకులకు స్థానిక ఉపాధి కార్యాలయంలో స్టేట్ రిసోర్స్‌పర్సన్ ఎస్. అచ్యుతరావు శనివారం శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2022-23ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో చేసిన పనులపై ఆడిట్ పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఆడిట్ పూర్తయిన తర్వాత గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మండల వ్యా ప్తంగా ఆడిట్ పూర్తి చేసిన తర్వాత సంబంధిత నివేదికలపై మండల కేంద్రంలో ప్రజావేదిక నిర్వహిస్తామని తెలిపారు. ఏపీఎం ఆదిలక్ష్మి, సీసీలు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పాఠశాల వార్షికోత్సవం

బొండపల్లి: మండలంలోని గొట్లాం గ్రామంలో గాయత్రీ స్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ జి.ఎరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

చీపురుపల్లి: స్థానిక జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన భవనాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించనున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.విజయలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రూ.8 కోట్ల నాబార్డు నిధులతో కళాశాలలో తరగతిగదులు, అడ్మిని స్ట్రేటివ్ బ్లాక్ భవనాలను నిర్మించిందని పేర్కొన్నారు. భవనాల ప్రారం భోత్సవంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీని వాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో పాటు ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నాగరాణి హాజరవు తారని తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం

మెరకముడిదాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.పావని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అతిథిగా హాజరవుతారని, మండల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

చీపురుపల్లి: పేరిపి గ్రామంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం,హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం మధ్యా హ్నం 3 గంటలకు ప్రారంభించనున్నారని ఎంపీడీఓ డి.శ్వేత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

ఆసరా సంబరాలు

మెరకముడిదాం/బొండపల్లి/ కొత్తవలస: మెరకముడిదాం, బొండపల్లి,కొత్తవలస మండలాల స్థాయి వైఎస్సార్ ఆసరా సంబరాలు ఆదివారం నిర్వహించనున్నట్లు మెరకముడిదాం ఎంపీడీఓ ఎం.పావని, బొండపల్లి ఎంపీపీ చల్లా చలంనాయుడు, కొత్తవలస వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. మెరకముడిదాం మండలం సంబ రాలను ఉదయం 10 గంటలకు గర్భాం గ్రామ సమీపంలోని పెట్రోల్‌బంక్ వెనుక ఖాళీ స్థలంలో నిర్వహిస్తారు. మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అతిథులుగా హాజరవుతారని ఎంపీడీఓ పేర్కొన్నారు. బొండపల్లి సంబరాలను ఆమండల కేంద్రంలోని భువి లేఅవుట్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారు. అతిథులుగా ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు పి.సురేష్‌బాబు, రఘురాజు హాజరుకానున్నట్లు ఎంపీపీ చలంనాయుడు తెలిపారు. కొత్తవలస మండల స్థాయి సంబరాలను మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం నిర్వహించనున్నారు. అతిథిగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజరవుతారని ఏపీఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంబరాలకు డ్వాక్రా సంఘ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

పీఆర్టీయూ జిల్లా సమావేశం

చీపురుపల్లి: పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం చీపురుపల్లిలో ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు హాజరవుతారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం తగదు



జామి: బీఎల్‌ఓలతో సమావేశమైన ఈఆర్‌ఓ మురళీకృష్ణ

జామి: సార్వత్రిక ఎన్నికల విధుల ను బీఎల్‌ఓలు సక్రమంగా నిర్వర్తించాలని, అలసత్వం ప్రదర్శించరాద ని ఈఆర్‌ఓ పి.మురళీకృష్ణ అన్నా రు.మండల బీఎల్‌ఓలతో తహసీ ల్దార్ కార్యాలయంలో శనివారం ఆ యన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎన్నికల విధులపై బీఎల్‌ఓలకు ఆయన అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు తదితర అంశాలపై ఆరా తీశారు. తహసీల్దార్ రాంబాయి, డీటీ సునీత తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయాలి

దత్తిరాజేరు: సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు బీఎల్‌ఓలు బాధ్యతగా పనిచేయాలని తహసీల్దార్ సుదర్శనరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల బీఎల్‌ఓల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పోలింగ్ బూత్‌ల ఎంతమంది ఓ టర్లు ఉన్నారు, ఎంతమంది మృతి చెందారన్న సమాచారం సిద్ధంగా ఉంచుకో వాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ఇతర సౌకర్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.